1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com

నీట మునిగిన పంటల పరిశీలన



వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం బోర్గాం చెరువు పై భాగంలోనున్న రైతుల పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టపోతున్నట్లు కోర్టు ద్వారా సమగ్ర విచారణ జరపాలని నోటీసులు రావడంతో, నీటిపారుదల శాఖ డిఈ బలరాం, ఈ ఇ అర్షత్ ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. చెరువు కట్ట ఎనిమిది ఇంచులు పెరగడంతో రైతుల పంట పొలాలు మునుగుతున్నట్లు వారు గుర్తించారు. శనివారం పూర్తిస్థాయిలో సర్వే జరిపించి నివేదికను సంబంధిత అధికారులకు పంపనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ భుజెందర్, సర్వేయర్ రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్మనిధికి
మతిస్థిమితం లేని వ్యక్తి ధాతృత్వం



నవతెలంగాణ-బోధన్

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె శుక్రవారం నాటికి 14వ రోజుకు కొనసాగింది. ఈ సమ్మె అవసరాల రీత్యా ఏర్పాటుచేసిన ధర్మనిధి హుండీలో అటువైపు వెళ్తున్న ఓ మతిస్థిమితం లేని వ్యక్తి తనవంతు సహాయంగా డబ్బులు వేసి తన ధాతృత్వం చాటారు. కామారెడ్డి జేఏసీ ప్రతినిధి సంజీవ్ మేజిక్ ప్రదర్శనలో సమ్మె శిబిరాన్ని అలరించారు.

తాము ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనీసం కనికరించడం లేదని ఇప్పటికైన స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ నిరసన సమ్మెలో నాయకులు విజయ్, బాబు, రేఖ, సుజాత,అక్బరీబేఖం, నాగరాణి, కవాత, సావిత్రి దశరథ్, రాము, నవీన్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక, సామాజిక, రాజకీయ
సమానత్వం కోసం మహాధర్నా

- కల్లుగీత కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయండి
- రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ పిలుపు
- వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న గౌడ కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 22న హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమేష్‌గౌడ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్.వెంకట్ గౌడ్ అధ్యక్షతన ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్స్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకట్ గౌడ్ మాట్లాడారు.

రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని చెప్పారు. తాళ్ళు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు వందలాది మంది చనిపోవడం, కాళ్ళు, చేతులు, నడుము విరగడం వంటి విషాద ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రెండ్రోజులకు ఒకరు చనిపోతున్నారని చెప్పారు. కల్లుగీత కార్మికుల ప్రమాదాలను నివారించాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2023- 24 బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరుతూ ఇందిరాపార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నట్టు చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం నేటికీ అమలు కావడం లేదు. వృత్తిదారులను సామాజికంగా చిన్న చూపు చూస్తున్నారని చెప్పారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల సీట్ల కేటాయింపులో ధనవంతులు, అగ్రకులాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. మనకు రోజు రోజుకూ ప్రాతినిధ్యం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కల్లుగీత వృత్తి ప్రమాదకరమైనప్పటికీ బతుకుదెరువు కోసం చేస్తున్నామన్నారు.

మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ కొన్ని హామీలు ఇచ్చారని చెప్పారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని, ద్విచక్ర వాహనాలు ఇస్తామని, లిక్కర్ షాపులు సొసైటీలకు ఇస్తామని, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారని తెలిపారు. అవి నేటికీ అమలు కాలేదన్నారు. ఇటీవల జరిగిన లిక్కర్ షాప్ టెండర్లలో సొసైటీలకు రిజర్వేషన్స్ కల్పించకుండా పాత పద్ధతినే కొనసాగించారని ఆవేదన వ్యక్తం చేశారు. 2022 అక్టోబర్ 21వ తేదీన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ సందర్భంగా యాదగిరిగుట్టలో సేఫ్టీ మోకు డెమో ఇప్పించారని చెప్పారు. ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు. వెంటనే వాటిని ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.

మెడికల్ కళాశాల ప్రారంభం

- హైదరాబాద్ నుంచి ప్రారంభించిన సీఎం కేసీఆర్
- పాల్గొన్న స్పీకర్ పోచారం, ఎమ్మెల్యేలు



ప్రారంభోత్సవానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

వర్చువల్ పద్ధతి ద్వారా ప్రగతిభవన్ నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీని ప్రారంభించారు. అంతకు ముందు శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గుమ్మడి కాయ కొట్టి కామారెడ్డి వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీలోకి ప్రవేశించారు. వారి వెంట ప్రభుత్వ విప్ గంప గోవెర్ధన్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డఫేదారి శోభ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు హనుమంతు షిండే, జాజాల సురేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్, వైద్య కళాశాల ప్రధానాచార్యులు వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. దృశ్యమాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీక్షించారు.

అనంతరం వైద్య కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వాగతం పలికారు. ఇక్కడ చదువుకునేందుకు చక్కటి వాతావరణం కల్పించామని చెప్పారు. కామారెడ్డి జిల్లా శాంతికి, మతసామరస్యానికి ప్రతీక అని, ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకున్నామని అన్నారు. వైద్య రంగంలో చాలా అవకాశాలుంటాయని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.





సీఐటీయూలో
ఈఎస్ఐ ఆస్పత్రి కార్మికుల చేరిక

- పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- సూపరింటెండెంట్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రిలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్, ఆఫీస్ స్టాఫ్ బిఎల్‌టియు నుండి సీఐటీయూలోకి మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సూపరిండెంట్ అరుణ జ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. ఈఎస్ఐ లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఔట్ సోర్సింగ్ ఆక్టివేట్స్ గా పరిగణిస్తూ సర్క్యులర్ జారీ చేయడం సరికాదని అన్నారు, ఏడు నెలలుగా వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ కార్మికులు యాదమ్మ సావిత్రి గోపిరెడ్డి మునీర్, నరసమ్మ, యాదమ్మ లక్ష్మి పాల్గొన్నారు.

బిచ్కుంద డిగ్రీ కళాశాలలో
యూనివర్సిటీ బృందం సందర్శన



నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద డిగ్రీ (అటానమాస్) కళాశాలకు పీజీ కోర్సులు మంజూరు చేయడంతో కళాశాలలో యూనివర్సిటీ అకాడమిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అతిఖ్, వివిధ శాఖాధిపతులు సందర్శించారు. కళాశాలలో వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలను అభివృద్ధి చేసిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీని అభినందించారు. పీజీ అడ్మిషన్ల కోసం బిచ్కుంద కళాశాలను ఎంపిక చేసుకోవాలని ఎమ్మే తెలుగు, ఇంగ్లీష్, ఎమ్మే కామర్స్ కోసం ఆసక్తి కలిగిన విద్యార్థులు కళాశాలలో సంప్రదించాలని సూచించారు. అనంతరం తెలంగాణ యూనివర్సిటీ డైరెక్టర్లను, వివిధ శాకాధిపతులను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ, అధ్యాపకులు సన్మానించారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి
- తొమ్మిది గ్రామపంచాయతీలకు ఉత్తమ అవార్డులు



అవార్డులు అందజేస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులు పొందడానికి గ్రామపంచాయతీలు పోటీతత్వం అలవర్చుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి అన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన తొమ్మిది గ్రామపంచాయతీలకు కామారెడ్డి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ (2023)లో భాగంగా అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇంకుడు గుంతలు, పచ్చదనం, పరిశుభ్రత వంటి కార్యక్రమాలు 100శాతం అమలు చేయాలన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గం సభ్యులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రెండు వేల జనాభాలోపు ఉన్న గ్రామ పంచాయతీలను మొదటి కేటగిరి, 2001 నుంచి 5000 వరకు జనాభా ఉన్న గ్రామపంచాయతీలను రెండో కేటగిరిగా, 5001 నుంచి పైన అధికంగా ఎంత జనాభా ఉన్నా మూడో కేటగిరీ కింద గ్రామపంచాయతీలను ప్రభుత్వం అవార్డుల ఎంపికకు గుర్తిస్తుందని తెలిపారు. గ్రామాల్లో 100శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు వాడుకలో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజూ గ్రామాల్లో తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు పంపే విధంగా చూడాలన్నారు. డంపింగ్ యార్డ్‌లో తయారైన సేంద్రీయ ఎరువులను రైతులకు విక్రయించి గ్రామపంచాయతీ ఆదాయం పెంచుకోవాలని చెప్పారు. రాష్ట్రస్థాయిలో జిల్లా గ్రామపంచాయతీలు అధికంగా అవార్డులు పొందాలని, అందుకోసం అభివృద్ధిలో పోటీ పడాలని సూచించారు.

జిల్లా స్థాయి అవార్డులు పొందిన గ్రామపంచాయతీల వివరాలు : శివాయిపల్లి, బస్వాపూర్, పెద్ద మల్లారెడ్డి, వాజిద్ నగర్, బీర్కూర్, అంబారిపేట, దోమకొండ, గర్గుల్, రత్నగిరి పల్లె ఉన్నాయి. సమావేశంలో డీఆర్‌డీఓ సాయన్న, డిపిఒ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డాక్టర్ చదువుకు పేదరికం అడ్డుకాకూడదు

- స్పందిస్తున్న దాతలు



ఆర్థికసాయం అందజేస్తున్న స్థానికులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

డాక్టర్ చదువుకు పేదరికం అడ్డు కాకూడదు అని మానవత్వంతో పలువురు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. పెద్దకొడప్ గల్ మండల కేంద్రానికి చెందిన శ్రీ రాం సుధాకర్ స్పందించి పోచారం గ్రామానికి చెందిన పాల్కే ఖేతన్ ,కృపాల డాక్టర్ చదువుల కోసం తన వంతుగా ముందుకు వచ్చి 11,000 రూపాయలు అందించారని పాల్కే ఖేతన్, కృపాల తండ్రి పాల్కే మారుతి తెలిపారు. వీరితో పాటు బి.టి.సివిల్ సప్లయ్ అధికారి సురేష్ తన వంతుగా 10000 రూపాయలు మరియు బాన్స్‌వాడకు చెందిన వ్యాపార వేత్త త్రిమూర్తి ఎంటర్ ప్రజెస్ యజమని నాగరాజు 10,000 రూపాయలు కూడా సహాయం చేసినట్లు సమాచారం అందించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన శ్రీ రాం సుధాకర్ మాట్లాడుతూ ఇంతే కాకుండా ముందు ముందు కూడా తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. పేద కుటుంబం విద్యార్థులు డాక్టర్ సీటును సాధించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. మరిన్ని దాతలు ముందుకు వచ్చి సహాయం చెయ్యాలని శ్రీ రాం సుధాకర్ కోరారు.

ఆయుష్మాన్ భారత్ సేవలు ఇంటింటికీ అందాలి

- డిప్యూటీ డిఎంహెచ్‌వో శోభారాణి




మాట్లాడుతున్న శోభరాణి

నవతెలంగాణ -లింగంపేట్

ఇంటింటికీ ఆయుష్మాన్ భారత్ సేవలు అందించాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్‌వో శోభారాణి ఏఎన్ఎంలకు సూచించారు. శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి, లింగంపేట్ మండలాలకు సంబంధించి ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్య సంరక్షణ సేవలు ప్రతి వ్యక్తికీ అందించాలని అన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఆయుష్మాన్ భారత్ ద్వారా ఇంటింటికీ సేవలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో ఈనెల 17వ తేదీ నుంచి ఆయుష్మాన్ భారత్ సేవలు ప్రారంభమవుతా యన్నారు. అదేవిధంగా ఆయుష్మాన్ భారత్ ద్వారా కార్డులు అందిస్తామన్నారు. అన్ని రకాల వైద్య సేవలు ఆయుష్మాన్ భారత్ ద్వారా అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి హిమబిందు, సిహెచ్ఓ రమేష్, యాదగిరి, ఆశ నోడల్ ఆఫీసర్లు రాణి, రుక్మిణి, సుగుణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెట్

- టెట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



తనిఖీ చేస్తున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన టీచర్స్ ఎలిజిబుల్ ఎంట్రెన్స్ టెస్ట్ (టెట్) పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష రాసే అభ్యర్థులు ముందుగానే సెంటర్‌లకు చేరుకొని తమ హాల్‌టికెట్ నెంబర్ ఆధారంగా సెంటర్‌లోపలికి తరలివెళ్లారు. పట్టణంలోని ఆర్.కె.కళాశాలలో శుక్రవారం జరిగిన టెట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. చీఫ్ సూపరింటెండెంట్‌ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలోని 24 కేంద్రాల్లో నిర్వహించిన రాష్ట్ర ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష (టెట్) మొదటి పేపర్, రెండో పేపర్ పరీక్ష ప్రశాంతంగా జరిగాయన్నారు. మొదటి పేపర్‌కు 5,535 మంది అభ్యర్థులకు గాను 4,700 మంది హాజరు కాగా, 835 మంది గైర్ హాజరయ్యారని అన్నారు. రెండో పేపర్‌కు 4,205 అభ్యర్థులకుగాను 3,971 మంది హాజారుకాగా, 234 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రమోహన్, ఆదర్శ పాఠశాలల అదనపు సంచాలకులు, రాష్ట్ర పరిశీలకులు సరోజినీ దేవి, డీఈఓ రాజు, పరీక్షల సహాయ సంచాలకులు నీలం లింగం కూడా పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

భయబ్రాంతులకు తలొగ్గేదే లేదు

- డిమాండ్‌లు పరిష్కరించే వరకూ సమ్మెలోనే అంగన్‌వాడీలు
- సీఐటీయూ నాయకులు రమేష్‌బాబు



జక్రాన్‌పల్లిలో నినాదాలు అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు



భీంగల్‌లో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు

నవతెలంగాణ-భీంగల్/ఆర్మూర్/జక్రాన్‌పల్లి

అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలను భయబ్రాంతులకు గురి చేస్తుందని దీనికి తలొగ్గేదే లేదని సిఐటియు జిల్లా నాయకుడు రమేష్ బాబు అన్నారు. పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మెశిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. అంగన్వాడి కార్యకర్తలు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను దృష్టిలో ఉంచుకొని 26 వేల రూపాయల వేతనంతో పాటు ఈపీఎఫ్ ,పి ఎఫ్ లాంటి సౌకర్యాలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని కోరుతూ న్యాయబద్ధంగా సమ్మె చేస్తుంటే వాటిని పరిష్కరించాల్సింది పోయి ప్రభుత్వం వారిని భయబ్రాంతులకు గురి చేసే పని పెట్టుకుందన్నారు. ఇందులో భాగంగానే అంగన్వాడి కేంద్రాలను వేరే శాఖల వారితో తెరిపించి సమ్మెనే లేదు అనే విధంగా చేస్తున్నారన్నారు. కానీ ఎంత భయబ్రాంతులకు గురిచేసిన తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు. ఈ సమ్మెలో ప్రాజెక్టు నాయకులు ప్రమీల ,గంగ లక్ష్మి విజయ, సంధ్య సునీత తో పాటు కార్యకర్తలు ఆయాల పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించే వరకూ సమ్మె

ఆర్మూర్ : అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ స్పష్టంచేశారు. తెలంగాణ అంగన్‌వాడీ అండ్ వెల్‌ఫర్స్ సిఐటియు ఆధ్వర్యంలో ఆర్మూర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట, జక్రాన్‌పల్లిలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరాలను శుక్రవారం సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయాలకు 16 వేల రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని గ్రాట్యూట్ ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత సౌకర్యం టీచర్లకు పది లక్షల రూపాయలు ఆయాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, అంగన్వాడి టీచర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ ఏరియా అధ్యక్షురాలు చంద్రకళ, అరుణ, లక్ష్మి, సునంద, అంగన్వాడీలు ఆయాలు తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com

కేజీబీలో విద్యార్థులకు యోగా పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మనోహర్

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని అమ్దాపూర్ కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు యోగా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ మిట్ట మనోహర్ విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చారు. సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒకరికి యోగ ఎంతో ముఖ్యమని కావున అందరు యోగాను అనుసరించాలని సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ హిమబిందు, మల్లగొండ శివ, వెంకటేష్, రాజు పాల్గొన్నారు.

ఐటీఐలో అడ్మిషన్‌లకు 4వ దశ నోటిఫికేషన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐ.లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు, ఇప్పటి వరకు సీటు పొందని అభ్యర్థుల కోసం 4వ సారి నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ) (బాలుర), జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్ యం.కోటీ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 న ఉదయం 11 లోపుగా %https://iti.telangana.gov.in%/ వెబ్ సైట్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఫేజ్ 1,2, 3 లలో నమోదు చేసుకున్న వారు మళ్లీ నమోదు చేయాల్సిన అవసరం లేదు అని, నమోదు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా అప్లికేషన్ ప్రింటెడ్ కాపీతో పాటు అన్నీ ఒరిజినల్ సర్టిఫికేట్లతో భౌతికంగా ఆసక్తిగల ఐటీఐకి వాక్-ఇన్ అడ్మిషన్లకు హాజరు కావాలని సూచించారు. ఈ వాక్-ఇన్ అడ్మిషన్ లు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ లలో ఈనెల 20 నుండి 23 వరకు ప్రతి రోజు ఉదయం 11 లకు ప్రారంభిస్తారు అని, ఇప్పటికే సీటు కేటాయించబడిన అభ్యర్థులకు అవకాశం లేదు అని వివరించారు.

పోరాడి డిమాండ్లు సాధించుకుందాం



వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న మున్నూరుకాపు నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

మున్నూరు కాపులమంతా ఐక్యమత్యంగా ముందుకు సాగి తమకు అమలు చేయాల్సిన డిమాండ్లను సాధించుకుందామని నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని లచ్చన్, పెద్ద షక్కర్గ, గ్రామాలతో పాటు డోంగ్లి మండల కేంద్రంలో శుక్రవారం సింహ గర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు ఎస్ గంగారం మాట్లాడుతూ ఈనెల 21న బిచ్కుంద మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గం స్థాయి మున్నూరు కాపుల సింహగర్జనకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మద్నూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం నాయకులు ఎస్ హనుమాన్లు, కర్ల సాయిలు, తైదల్ చందర్, అనుము వార్ హనుమాన్లు, తుం గంగాధర్, తూమ్ రాములు, లచ్చన్ గ్రామానికి చెందిన దయ్యాల సంతోష్, ఉప సర్పంచ్ సంజీవ్, వెంకట్, తోటవార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను ప్రతిష్ఠించి, వినాయక చతుర్థి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం సుభాష్ నగర్ లోని జిల్లా పరిషత్ కూడలి, పాత జిల్లా పరిశ్రమల శాఖా లో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు చెరువు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ హితం కోసం మట్టి విగ్రహాల వినియోగం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో కూడిన విగ్రహాల వల్ల అనేక పర్యావరణానికి హాని చేకూరుతుందని, విగ్రహాలను నిమజ్జనం చేసే నీరు కలుషితం అవుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా మట్టి విగ్రహాలను రూపొందిస్తూ ప్రజలకు పంపిణీ చేస్తుండడం అభినందనీయమని అన్నారు. ప్రజలు కూడా పర్యావరణ హితం కోసం మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజినల్ ఆఫీసర్ లక్ష్మణ్ ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, నర్సయ్య, వయోజన విద్యా శాఖ అధికారి ఆనంద్, పొల్యూషన్ బోర్డు కార్యాలయ సిబ్బంది మానస, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎవరక్కడా..?

- రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నిలిచిన స్టాంపుల విక్రయం



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో శుక్రవారం స్టాంపులు విక్రయం నిలిచిపోయింది. సంబంధిత ఉద్యోగి విధుల్లో లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా మరొకరిని ఏర్పాటు చేయకపోవడంతో స్టాంపుల విక్రయాలు నిలిచిపోయాయి. స్టాంపులు కొనుగోలుకు వ్యయప్రయా లకు ఓర్చి వచ్చిన వినియోగదారులు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. స్టాంపుల విక్రయాలపై అధికారులను ఆరా తీస్తే.. సదరు ఉద్యోగి విధులకు రాకపోవడంతో నిలిపేసినట్టు చెప్పడం గమనార్హం. మరోరోజు రావాలని, లేకుంటే బయట కొనుగోలు చేయాలని చెప్పడం కొసమెరుపు. అయితే రిజిస్ట్రేషన్ కార్యాలయంలో స్టాంపుల విక్రయం నిలిచిపోయిన సంగతి తెలిసి.. బయట విక్రయించే వారు అమాంతంగా ధర పెంచి వినియోగదారుల జేబు గుల్ల చేసిన పరిస్థితి నెలకొంది. స్టాంపులు విక్రయించే అధికారి సెలవు లో వెళ్ళారా, అలస్యం వచ్చారా అనేది విధుల్లో ఉన్న అధికారులకు పూర్తి సమాచారం లేదు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ హాస్టల్లోని సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఇంటిగ్రేటెడ్ స్కూల్ హాస్టల్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో గల న్యాల్‌కల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ.. న్యాల్కల్ హాస్టల్ లో విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి, హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారు. అయితే అక్కడ పర్యవేక్షణ సంబంధించి అనేక లోపాలు ఉన్నాయి అని ,అక్కడ సీసీ కెమెరాలు లేకపోవడం, హాస్టల్ కు వాచ్ మెన్ ఉన్నప్పటికీ తాను పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం వలన విద్యార్థులు ప్రతిరోజూ రాత్రి సమయంలో హాస్టల్ బయటకు వెళ్తున్నారని తెలిపారు. దీన్ని అదుపు చేయడంలో అక్కడి హాస్టల్ వార్డెన్ కూడా విఫలమవుతున్నాడని అన్నారు.అదే విధంగా దోమల బెడద, పాములు లాంటివి రావడం వలన విద్యార్థులు భయాందోనలతో సతమతమవుతున్నారని, అలాగే చిన్న చిన్న పిల్లలు ఉంటున్న హాస్టల్ లో జరగరాని సంఘటన జరగకముందే , అధికారులు స్పందించి వెంటనే అక్కడ సీసీ కెమెరాలు అదేవిధంగా వీధిలైట్లు ఏర్పాటు, అదనపు ఒక వాచ్ మెన్ నియమించే రకంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు సందీప్ మరియు నగర నాయకులు సంతోష్, అసిఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ తాతా..
మాకు పౌష్టికాహారం ఇప్పించండి

- చెవిలో పువ్వుతో నిరసన
  అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా చిన్నారుల
- ప్లకార్డుల ప్రదర్శన
  చెవిలో పువ్వుతో ఉద్యోగుల ధర్నా
- కొనసాగుతున్న సమ్మె.. ఎవరూ
  పట్టించుకోవడం లేదని ఆగ్రహం



పలకపై కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్న చిన్నారులు



మోపాల్‌లో రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ-మోపాల్

కేసీఆర్ తాతా నమస్కారం. మాకు పౌష్టికాహారం ఇప్పించండి. మా అంగన్‌వాడీ టీచర్‌లు మాకు కావాలె' అంటూ చిన్నారులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కోరడం అందరినీ ఆకర్షించింది. మోపాల్ మండల కేంద్రంలో అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా చిన్నారులు మద్దతు తెలిపి ప్లకార్డులు ప్రదర్శించారు. కాగా జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె శుక్రవారం కొనసాగింది. ఇన్ని రోజులుగా సమ్మె చేపడుతున్నా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని, ఎవరూ తమ గోడును పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మోపాల్ : మోపాల్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లు చెవిలో పువ్వులు పెట్టుకుని తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు కూడా తమ నిరసనను కొనసాగిస్తామని, సీఎం కేసీఆర్ ఎంతోమంది ఉద్యోగులకు వారికి సరియైన న్యాయం చేశారు. అలాగే తమ కూడా న్యాయం చేయాలని తమ డిమాండ్ల న్యాయమైనవే అని వాటిని పరిష్కరించాలని రాజ్యలక్ష్మి కోరారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తాము ధర్నా నిర్వహిస్తున్న ఈ ఒక్క అధికారులు కానీ మరియు పాలకులు కానీ తమ సంఘీభావం తెలపడం లేదని, తాము కూడా తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నామని తాము కూడా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులమేనని తెలంగాణ తెచ్చిన కేసీఆర్ మా బాధలను అర్థం చేసుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరారు. ఇక్కడ కొందరు చిన్నారులు వినూత్నంగా కేసీఆర్ తాత మా అమ్మల బాధలు అర్థం చేసుకోమని ధర్నా నిర్వహించే ప్రదేశంలో పలక పైన రాసుకుని పట్టుకుని ఉండటం చాలా మందికి దారిన వెళ్లే ప్రజల హృదయాలను కలిచివేసింది. గ్రామాల్లో తమ తహతకు మించి పనిచేస్తున్నామని తమ కనీసం 26 వేల వేతనం పెన్షన్ సదుపాయం కల్పించాలని పదేపదే కోరుతున్న ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు గంటసేపు రోడ్డుపై నిరసన కూడా వ్యక్తం చేశారు. ఏఎస్ఐ రమేష్ అచ్చి ఆందోళనలకారులతో మాట్లాడి వారికి విజ్ఞప్తి చేసి రోడ్డుపై బైఠాయించిన వారిని ఖాళీ చేయించారు. ఈ కార్యక్రమంలో లీడర్లు రాజ్యలక్ష్మి మరియు సులోచన, సురేఖ, స్వప్న, రజిత తదితరులు పాల్గొన్నారు.



వర్నిలో

వర్ని(మోస్రా): అంగన్‌వాడీ సెంటర్లను తెరవాలని ఐకేపీ వీఓఏ, ఆశా వర్కర్లను పురమాయిస్తూ, ప్రభుత్వం కార్మికుల మధ్య చిచ్చు పెట్టి, తమాషా చూస్తుందని అంగన్ వాడీ ఉద్యోగులు మండిపడ్డారు. శుక్రవారం మోస్రా మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో మోస్రా - నిజామాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్ కరుణా దేవి మాట్లాడుతూ, ప్రభుత్వ స్కీంలలో పనిచేస్తున్న కార్మికులు సెంటర్లను తెరవాలని ఒత్తిడికి గురి చేస్తూ, సమ్మెను నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతుందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే అంగన్ వాడీ ఉద్యోగుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, కార్మిక నాయకుడు మేకల మల్లేష్, టీచర్లు కరుణాదేవి, ఎలిజబెత్ రాణి, సురేఖ, జయశ్రీ, లక్ష్మి నర్సు బాయి, ఆయలు బాలమణి, రూప, మోగులాబాయి, రాధా తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: తమ డిమాండ్లు పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది.మండల కేంద్రంలోని హాస కొత్తూర్ చౌరస్తా వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారంతో ఐదవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతోపాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాగా మండలంలోని ఉప్లూర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులు కేసీఆర్ తాత నమస్కారం, అంగన్వాడి ఉద్యోగులను రెగ్యులర్ చేయండి, కేసీఆర్ తాత మా పౌష్టికాహారం.. మా టీచర్లు మాకు కావాలి అని పలకలపై రాసి ఉన్న నినాదాలతో కూడిన బోర్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ భీమ్ గల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు యమున, మండల అధ్యక్షురాలు మంజుల, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ఓపెనింగ్‌కు తరలిన నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

కామారెడ్డిజిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి పలు మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. వర్చువల్ విధానంలో సీఎం కేసీఆర్ మెడికల్ కాలేజీని ప్రారంభించారు. జుక్కల్ మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్లినట్టు సీనీయర్ నాయకుడు నీలు పటేల్ తెలిపారు. మహమ్మదాబాద్ తండా రాజు , పడంపల్లి మాజీ విండో చైర్మేన్ రాజుపటేల్, కేమ్రాజ్ కల్లాలీ లో మాజీ సర్పంచ్ సుంకరి వెంకన్న లొంగన్ సర్పంచ్ ఉషారాణి సదుపటేల్, జుక్కల్ మండల కేంద్రం నాయకులు, భారీగా జన సమీకరణ తో తరలివెళ్లారు. నాయకులు నీలుపటేల్, మాజీ ఎంపిపి శట్కార్, బస్వంత్ పటేల్ మాజీ మార్కెట్ చైర్మేన్ సాయాగౌడ్, ఇటుకబట్టి రాజు, సుంకరి వెంకన్న, బొల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



మాచారెడ్డి నుంచి తరలుతున్న నాయకులు



జుక్కల్ నుంచి

మద్నూర్: కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం నాడు వైద్య కళాశాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి మద్నూర్ డోంగ్లి మండలాల్లోని ప్రతి గ్రామపంచాయతీ నుండి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులు ఎంపీటీసీ లు అలాగే సొసైటీ చైర్మన్లు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

మాచారెడ్డి: పాల్వంచ మండలంలోని భవానిపేట్ గ్రామ సర్పంచ్ మద్దెల రాజు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా నిధులు పార్టీ నాయకులు కామారెడ్డి జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మద్దెల రాజు మాట్లాడుతూ జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లేబర్.. ఆయనకో అసిస్టెంట్

- మున్సిపల్ లేబర్ తీరు..

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఒకవైపు ఉద్యోగాలు లేక కొందరు నానా ఇబ్బందులు పడుతుంటే మరోవైపు నిజామాబాద్ మునిసిపల్ శాఖలోని 3 జోన్ లో పనిచేస్తున్న ఓ కార్మికుడు తనకు ఏకంగా ఓ అసిస్టెంట్‌ను పెట్టుకొని పని చేయిస్తున్నట్టు సమాచారం. నిజామాబాద్ మున్సిపల్ శాఖలో లేబర్ గా పనిచేస్తున్న ఓ కార్మికుడు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నాడు. అసలే ఉద్యోగం లేక కొందరు ఇబ్బందులు పడుతుంటే.. అవుట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తూ తన స్థానంలో మరో వ్యక్తిని ఏర్పాటు చేయడం గమనార్హం. సదరు కార్మికుడికి రూ.14 వేలు వస్తుండగా.. అందులో నుంచి 8 వేలు తాను ఏర్పాటు చేసుకున్న వ్యక్తికి వేతనంగా చెల్లిస్తున్నట్టు సమాచారం. లేబర్‌గా పని చేస్తున్న వ్యక్తి సుమారు 9 నెలల నుండి విధుల్లో పాల్గొనకుండా అధికారుల దగ్గర పైరవీలు చేస్తూ అధికారులతో మన్ననలు పొందుతూ పై అధికారులకు వత్తాసు పలుకుతూ పనులు చక్కబెడుతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆ కార్మికుడు మున్సిపల్ శాఖలో లేబర్ విభాగంలో గత రెండు సంవత్సరాల నుంచి ఔట్సోర్సింగ్ లోనే పని చేస్తున్నప్పటికీ ఆయన స్థానంలో మరొకరిని, ఆయనకు ఆయన గానే నియమించుకోవడంతోపాటు పక్కన ఉన్న కార్మికులు ముక్కున వేలు వేసుకొని చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ కార్మికుడు విధులు నిర్వర్తించకుండా పై అధికారులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కనిపిస్తుండటం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి కార్మికుడే పనిలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని తోటి కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో శుక్రవారం బాల్కొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచార నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, గ్రామంలో మంత్రి చేసిన అభివృద్ధి పనులు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి వేముల ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపంచాలని కోరారు. మంత్రి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, రైతుబంధు కమిటీ మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, టిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు హైమద్ హుస్సేన్, మండల కో ఆప్షన్ సభ్యుడు అజ్మత్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత గణేష్, రైతు విభాగం మండల అధ్యక్షుడు బద్దం రాజశేఖర్, యూత్ విభాగం మండల అధ్యక్షుడు కొత్తపల్లి రఘు, ఉప సర్పంచ్ పాలెపు చిన్న గంగారం, నాయకుల సుంకరి మురళి, నవాబు పాషా, సంత రాజేశ్వర్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో



భీంగల్‌లో

భీంగల్: బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పట్టణ కేంద్రంలో ఒకటో వార్డులో చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను, అలాగే రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ఎనిమిదో వార్డులో కౌన్సిలర్ సతీష్ గౌడ్, కారేపల్లి, దేవనపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు తుక్కాజి నాయక్ ,బొడ్డు గంగారం ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మరోసారి గెలిపించాలని కోరుతూ డోర్ స్టిక్కర్లను అతికించారు ఈ ప్రచారంలో భీఆర్ఎస్ నాయకులు కవిత గంగాధర్ ,మంచిర్యాల రమేష్ ,గోపి , రవి,శ్రీనివాస్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలాజీ జెండావద్ద అన్నదానం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో గాంధీ చౌక్ అవర్ణంలో బాలాజీ జెండా ఉత్సవాలు ఘనంగా చేపడుతున్నారు. శుక్రవారం జండా సమీపంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం బాలాజీ జెండా మహారాష్ట్ర నుండి మద్నూర్ కు చేరుకుంటుంది. ఈ జెండా మద్నూర్ మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం 11 రోజులపాటు ఉంటుంది. గ్రామ ప్రజలు ప్రతిరోజు బాలాజీ జెండాకు చక్కెర పంచి మొక్కులు చేర్చుకుంటారు. ఈ జెండా ఉత్సవం ముగింపు నేడు జరగనుంది.

శ్రీ కృష్ణాష్టమి మహోత్సవంలో విజయ్ విద్యార్థిని

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా ద్వారకానగర్ లో ఈనెల 07న ఇస్కాన్, నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో కూచిపూడి విభాగంలో విజయ్ హైస్కూల్లో 1వ తరగతి చదువుతోన్న జి.చైత్ర ఆనంది పాల్గొని ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నా సందర్భంగా విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత చిన్నారి జి.చైత్ర ఆనంది ని అభినందించారు.

అనుమతి లేని కోచింగ్ సెంటర్లు సీజ్ చెయ్యాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అనుమతి లేకుండా కొనసాగుతున్న కోచింగ్ సెంటర్‌లను సీజ్ చెయ్యాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్, ఎ.ఐయస్.బి జిల్లా అధ్యక్షులు మహేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక(టివియువి), ఎ.ఐ.యస్.బి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా లో విచ్చలవిడిగా అనుమతి లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లు పై చర్యలు తీసుకోవాలని అదనపు జిల్లా విద్యాశాఖాధికారి నాగ జ్యోతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిజామాబాద్ నగరంలో నిబందనలకు విరుద్ధంగా ప్రభుత్వ నోటిఫికేషన్లు రాగానే విచ్చలవిడిగా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని వేలాది రూపాయలు డబ్బులు దండుకుంటున్నారని, నిరుద్యోగులకు వల వేసేందుకు తప్పుడు ర్యాంకులతో కరపత్రాలు , ఫ్లెక్సీల తో ప్రచారం చేస్తున్న తప్పుడు కోచింగ్ సెంటర్లు సీజ్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్యంగా ఉంటేనే పాఠ్యాంశాలు శ్రద్ధగా వింటారు

నవతెలంగాణ-ఎడపల్లి



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉపాధ్యాయులు బోధించి పాఠ్యాంశాలను చక్కగా విని చదువుకునే అవకాశం ఉంటుందని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి వినీత్ రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల పరిధిలోగల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో శుక్రవారం ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బాలికలకు ఆరోగ్యపరీక్షలను వైద్యులు నిర్వహించారు. ప్రతి ఒక్క బాలికలకు పరీక్షలు నిర్వహించి బాలికలకు కావలసిన ఔషధాలను వైద్యులు వినీత్ రెడ్డి పంపిణీ చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బాలికలు వర్షంలో తడవకుండా వెచ్చగా ఉండాలన్నారు. సర్ది దగ్గు దమ్ము లాంటి వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నందున పిల్లలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డెంగి కలల మలేరియా ఇతర వ్యాధుల నివారణ కోసం బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సుహాసిని రెడ్డి, ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాఠశాల కళాశాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈ నెల 18 నుండి 22 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించబోయే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చౌక్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం కొనసాగాయి. దీక్షలు ఎంఎస్పి సీనియర్ నాయకులు గంధబాల నాగభూషణ్ మాదిగ నాయకత్వంలో జిల్లా కోఆర్డినేటర్ దల్లా సురేష్ మహాజన్ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహిస్తూ ఈ సందర్భంగా గంధమాల నాగభూషణ్ మాదిగ మాట్లాడుతూ.. 2014లో నరేంద్ర మోడీ ప్రధాని అభ్యర్థిగా మాదిగ మాదిగ ఉపకలాలకు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ న్యాయం చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ దల్లా సురేష్ మాదిగ, ఎంఎస్పి ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి మైలారం బాలు, మాదిగ ఎంఎస్పి నిజాంబాద్ అర్బన్ ఇంచార్జ్ యాదాసి రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో నాలుగో విడత దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని దడ్గీ చౌరస్తాలో గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో నాలుగో విడత అడ్మిషన్లకై నోటిఫికేషన్ జారీ చేసినట్టు కళాశాల ప్రిన్సిపల్ తోట వెంకటశివరావు ప్రకటన ద్వారా తెలిపారు. నాలుగో విడత అడ్మిషన్ల కై పదో తరగతి ఉత్తీర్ణులైన, ఫెయిల్ అయిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఆప్షన్‌లు పెట్టుకోవాలని ప్రస్తుతం ఐటిఐ బిచ్కుంద కళాశాలలో ఎలక్ట్రిషన్, సేవింగ్ టెక్నాలజీ (టైలరింగ్)లో ఖాళీలు ఉన్నాయని అప్లై చేయాల్సిన తేదీ ఈ నెల 14 నుండి 20వ తారీకు ఉదయం 11 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిరంతరం అభివృద్ధి పనులు

- గల్లీగల్లీకి రోడ్లు ప్రతి గడపకు సంక్షేమం

ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

గల్లి గల్లి కి రోడ్లు గడపగడపకు సంక్షేమం నిరంతరం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నిజామాబాద్ పట్టణీకరణంగా చెందుతుందని విద్యా ఉపాధి అవకాశాల కోసం నిజామాబాద్ నగరానికి వస్తున్న ప్రజలు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తతెలిపారు. నగరంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేపట్టారు. అందులో భాగంగానే 15వ డివిజన్ నిజాం కాలనీలో 1 కోటి రూ.లతో నిర్మిస్తున్న రోడ్లు డ్రైనేజి పనులను ప్రారంభించారు. 25వ డివిజన్ కోటగల్లీ మార్కండేయ మందిరం వద్ద 1 కోటి రూ.లతో నిర్మిస్తున్న రోడ్లు డ్రైనేజి పనులను ప్రారంభించారు. 21వ డివిజన్ పి అండ్ టి కాలనీ లో 1 కోటి రూ.లతో నిర్మిస్తున్న రోడ్లు డ్రైనేజి పనులను ప్రారంభించారు. 20వ డివిజన్ బ్యాంక్ కాలనీ లో 1 కోటి రూ.లతో నిర్మిస్తున్న రోడ్లు డ్రైనేజి పనులను ప్రారంభించారు. 20వ డివిజన్ బ్యాంకు కాలనీ లో 10 లక్షల రూలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ.. 'నిజామాబాద్ నగరం లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. నగర ప్రజల సౌకర్యార్థం సమీకృత మార్కెట్‌లు నిర్మిస్తున్నాము. నగర ప్రజలు ఆహ్లాదకరమైన వాతరణంలో సేద తీరేందుకు ప్రభుత్వ స్థలాలలో పార్కులు నిర్మించాము. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నిజామాబాద్ ప్రజాలకు మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని' తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి ,మాజీ మేయర్ ఆకుల సుజాత, సిర్ప రాజు-యెనుగందుల మురళి,సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి చందర్,15వ డివిజన్ కార్పొరేటర్ ముచుకుర్ లావణ్య నవీన్,నాయకులు జావీద్,25వ డివిజన్ కార్పొరేటర్ సిరిగాధ ధర్మపురి,కో అప్షన్ మెంబర్ అంతరెడ్డి లత దేవేందర్ రెడ్డి,నాయకులు చింతకాయల రాజు,కస్తూరి గంగ రాజు,పాలకొండ నర్సింగ్ రావు, తుమ్మ నాగభూషణం,శివ ప్రసాద్,సాప మోహన్,కృష్ణ రెడ్డి,21వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి నర్సుభాయి సూరి,20వ డివిజన్ కార్పొరేటర్ న్యాలమ్ రాజు, బి ఆర్ ఎస నాయకులు నాయిని సుజన్, యెండల ప్రసాద్,యెండల ప్రదీప్,గోపరి లక్ష్మణ్,గంగమని మరియు అధికారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు స్వాగతం పలువకుతున్న నాయకులు



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, మేయర్

ఇంజినీర్‌లకు సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇంజినీర్స్ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని ఐదుగురి ఇంజనీర్లకు క్లబ్ శుక్రవారం తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు భూలోకం విజయకాంతరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 15 ఇంజనీర్స్ డే జరుపుకుంటామని భారతదేశపు మొట్టమొదటి సివిల్ ఇంజనీర్లలో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఒకరు వీరికి 1955 సంవత్సరంలో భారతరత్న కూడా లభించిందన్నారు. జాతీయ ఇంజనీరింగ్ జాతీయ ఇంజనీర్స్ డే అనేది పనిని గౌరవించే, ఇతర ఇంజనీర్లకు కూడా గుర్తించే రోజు అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, గణేష్ గుప్తా, నాగరాజు, నరసయ్య ప్రసాద్, ఇంజనీర్స్ కు సన్మానం చేశరు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూలోకం, విజయ్ కాంత్ రావ్, కార్యదర్శి బంగారు వీరబ్రహ్మం కోశాధికారి అనంథ్ కులకర్ణి ప్రాజెక్టు చైర్మన్ ముక్క శ్రీనివాస్ గుప్తా రోటరీ క్లబ్ సభ్యులు సూర్యప్రకాష్, శ్రీనివాస్ చంద్రశేఖర్,సంపథ్, దండు గోవర్ధన్ , వేములవాడ దేవీదాస్ , గౌరి శంకర్ , రాజ శేఖర్ ,చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



తనిఖీ చేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

టెట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఎస్.వీ కళాశాలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరుపుతూ, చీఫ్ సూపరింటెండెంట్ ను కలెక్టర్ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనలను పాటిస్తూ, సమయానుసారంగానే ప్రశ్నాపత్రాల బండిళ్లను తెరిచారా అని ఆరా తీశారు. పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, కాపీయింగ్ కు అవకాశం లేకుండా రెండవ సెషన్ టెట్ పరీక్ష కూడా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును పరిశీలించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా అధికారుల దృష్టికి తేవాలని చీఫ్ సూపరింటెండెంట్‌కు సూచించారు.

త్వరగా పనులు పూర్తిచేయాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల కోటగల్లీలో 25 లక్షల తో నిర్మిస్తున్న పద్మశాలీ ల ఆరాధ్యదైవం శ్రీ భక్త మార్కండేయ మందిరం పున:నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. 50 సంవత్సరాల చరిత్ర కలిగిన మార్కండేయ మందిరం శిథిలావస్థకు చేరుకోవడం తో ఎమ్మెల్యే గణేష్ బిగాల ప్రత్యేక చొరవ తీసుకుని 25 లక్షల రూ.లు, నిధులు మంజూరు చేశారు. పద్మశాలి మినీ కళ్యాణ మండపానికి 1 కోటి 50 లక్షల రూ.ల ప్రత్యేక నిధులు మంజూరు చేశారు.సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకవస్తామని తెలిపారు. భక్త మార్కండేయ మందిరం మరియు పద్మశాలీ మినీ కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేయడం పట్ల పద్మశాలి సోదర-సోదరీమణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,యెనుగందుల మురళి,సిరిగాధ ధర్మపురి,పులగం హన్మాండ్లు, ఎస్ ఆర్ సత్య పాల్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్‌స్కీంపై అవగాహన



మాట్లాడుతున్న సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మి

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఫతేపూర్ గ్రామంలో పోస్టల్ స్కీములపై శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీఎం వెంకటేష్ గ్రామ సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మి మాట్లాడుతూ భారత ప్రభుత్వము సమాచార మంత్రిత్వ పోస్టల్ శాఖ డిసిడిపి డక్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌పై వివరించారు. ప్రతి ఒక్కరూ పోస్టాఫీసులో సేవింగ్ ఖాతాలు, ఆర్డీలు, సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లు మీ సౌలభ్యం కొరకు తెరిచి వినియోగించుకొని ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెయిల్ వోవారీస్ చంద్రశేఖర్ ,దశరథ్ ,బీపీఎంలు సీహెచ్ దివ్య, వెంకటేష్ పోస్టల్ స్కీమ్స్ గురించి ప్రజలకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో బీపీఎంలు ఏబీపిఎంలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే సంబరాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథి కళాశాల పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ గ్లోబల్‌కోఆర్డినేటర్ అధ్యక్షులు, బిగాలా కృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ మహేష్ బీగాల మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుకోవడం తన అదృష్టమని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిజామాబాద్ పట్టణానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల రావడానికి కృషి చేస్తానని, మధ్యలో ఆగిపోయిన గర్ల్స్ హాస్టల్ భవనాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఏ అవసరం ఉన్నా తను కలవాలని సూచించారు. కళాశాల మెయిన్ గేట్ ఆర్చ్ తొందరగా పూర్తి చేయిస్తాను అని, విద్యార్థులు బాగా చదువుకొని కళాశాలకి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, చదివి పెద్దగా అయిన తర్వాత కళాశాలకు సేవ చేయాలని సూచించారు. అప్పటి కళాశాల గురువులు మమ్మల్ని మంచిగా తీర్చడంతో ఇప్పుడు ఈ స్థితిలో ఉన్నామని గుర్తు చేశారు. తన తండ్రి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం కళాశాల టాపర్స్‌కి క్యాష్ అవార్డ్స్ ఇస్తున్నామని, ఇదీ కొనసాగిస్తామని వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసినటువంటి ఎన్పీడీసీఎల్ ఎస్ఈ రాపల్లి రవీందర్ మాట్లాడుతూ ఈ కళాశాల పూర్వ విద్యార్థులు ఈ కళాశాలను మర్చిపోకుండా సేవలందిస్తున్నందుకు పూర్వ విద్యార్థుల సంఘానికి అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీరామ్ కుమార్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో కళాశాలకు విద్యార్థులకు ఎంతో మేలు చేకూరిందని, ముందు పూర్వ విద్యార్థుల సంఘం ఇలాగే సేవలు అందించాలని కోరారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పి.బాలనరసింహులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు మా సంఘానికి పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు, అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది సహకారం అందిస్తున్నారు అని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన 25 మంది ఇంజనీర్లను పూర్వ విద్యార్థులు సన్మానించారు. కళాశాల టాపర్ లకు 15 మంది స్టూడెంట్స్ ని సన్మానించి, క్యాష్ అవార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, గౌరవ అధ్యక్షులు పి. నారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు కేఎల్వీ రమణ, కోశాధికారి బిర్రు వంశీ కుమార్, సంయుక్త కార్యదర్శి పోలాసా సత్యనారాయణ, సలహాదారుడు నర్సింగ్ రావు, రత్నాకర్, గంగ రెడ్డి, ఫణి రాజ్ సివిల్ హెడ్, లెక్చరర్స్ రజని హాస్టల్ వార్డెన్,గోపాల్ నాయక్ ఎన్సిసి ఆఫీసర్, భాను చందర్, రాఘవేందర్, సోంప్రసాద్, కార్యవర్గ సభ్యులు వినోద్ ఏ ఈ, ఆర్. సుస్మిత , ఎం సదాశివ్,బాబా శ్రీనివాస్, డి శ్రీనివాస, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కళాశాల సిబ్బంది రెండు వందల మంది పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వాళన చేస్తున్న దృశ్యం

మంత్రి చేసిన అభివృద్ధిని ఇంటింటా గుర్తు చేయాలి



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అందించిన విస్తృత అభివృద్ధి పనులను ఇంటింటికి వెళ్లి గుర్తు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోన సముందర్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ కార్యకర్తలు సగర్వంగా చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అందించారన్నారు. ఈ అభివృద్ధిని కార్యకర్తలు గ్రామంలో ప్రజలకు గుర్తు చేస్తూ వివరించాలన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు చెప్పే కల్లిబొల్లి కథలను ప్రజలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. మంత్రి అందించిన అభివృద్ధిని నిరంతరం ప్రజల్లో వివరిస్తూ పోతే ప్రతిపక్ష నాయకులకు ప్రజలే తగిన రీతిలో సమాధానం చెబుతారన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు.ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కాలేరు శేఖర్, సర్పంచ్ ఇంద్రాల రూప రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలావత్ ప్రకాష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు అమర్, పిఎసిఎస్ చైర్మన్ సామా బాపురెడ్డి, ఉప సర్పంచ్ పేరం లింబాద్రి, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు కొమ్ముల రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవలు

సభను విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభను విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈనెల 17న అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభకు నిర్వహిస్తున్నట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం పూర్తి కోసం పెట్టి చాకిరి విముక్తి కోసం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగి నాలుగువేల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అమరులు అయ్యారని, కమ్యూనిస్టుల ప్రభావంతో కుల మత ప్రాంతాలకు అతీతంగా నిర్వహిస్తే దాన్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఒక మతాన్ని కో కులాన్నికో వ్యతిరేకంగా జరిగినట్లుగా వక్రీకరించి చరిత్రను బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కానీ స్వాతంత్ర ఉద్యమంలో కానీ ఎటువంటి పాత్ర లేని ఆర్ఎస్ఎస్ విమోచన దినోత్సవం నిర్వహించాలని చూస్తున్నారని వారి కొంతమంది విద్రోహం అని నిర్వచిస్తూ కమ్యూనిస్టుల ప్రభాల్యం తగ్గించే విధంగా చూస్తున్నారని అన్నారు. అందువల్ల తెలంగాణ సాయిధ పోరాటం వారోత్సవ విషయాలను వివరించటానికి ఈనెల 17న ఉదయం 10 గంటలకు సదస్సు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ సదస్సుకు ముందు వినాయక్ నగర్ లోని ఐలమ్మ విగ్రహం వద్దనుండి అంబేద్కర్ భవన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. దీనికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ రాష్ట్ర కమిటీ సభ్యులు జయ వెంకటేష్ పాల్గొంటున్నారని అందువల్ల జిల్లాలోని పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

పోస్టాఫీస్ సేవలపై అవగాహన

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామీణ తపాలా జీవిత బీమా తక్కువ ప్రియంతో అధిక బోనస్ వస్తుందని 18 సంవత్సరాలు నిండి 65 సంవత్సరాల లోపు ఉన్న వృద్ధులు యువకులు, మహిళలు తపాలా జీవిత బీమాను కట్టుకోవాలని ఎడపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పోల మల్కా రెడ్డి అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తపాలా శాఖ భారత ప్రభుత్వం గ్రామీణ తపాలా జీవిత బీమా సంయుక్త ఆధ్వర్యంలో తపాలా శాఖ అధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు యువకులు మహిళలు రైతన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్కారెడ్డి మాట్లాడారు. తపల శాఖ భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సభ్యులను చేసుకోవాలని ఆయన కోరారు.

కామర్స్ విభాగంలో ఎన్. శ్వేతకు డాక్టరేట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని కామర్స్ విభాగంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్. శ్వేతకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను శుక్రవారం ప్రదానం చేసింది. తెలంగాణ యూనివర్సిటీ లో కామర్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ రాంబాబు గోపిశెట్టి పర్యవేక్షణలో నిజామాబాద్ లో గల బీడీ కార్మికుల జీవన ప్రమాణాలు - ఉపాధి సమతుల్యత అనే అంశంపై పరిశోధన చేసి పరిశోధన గ్రంథాన్ని ఉస్మానియా యూనివర్సిటీ కి సమర్పించారు. బీడీ కార్మికుల జీవన విధానంలోని మౌలిక సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి కార్మికుల ఉపాధి అవకాశాలను ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చునో స్వీకరించిన దత్తాంశం ఆధారంగా విశ్లేషించి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవడానికి అనేక సులభమైన మార్గాలను తన పరిశోధన గ్రంథంలో విశ్లేషించి యూనివర్సిటీకి సమర్పించారు. తన వెన్నంటి ఉండి మార్గదర్శకం తన పరిశోధన పర్యవేక్షకులు రాంబాబు గోపిశెట్టి కి, తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లు చెన్నప్ప , అప్పారావు, ఇంద్రగంటి శేఖర్, ప్యాట్రిక్ ఆంటోనీ, జి.నరేష్ రెడ్డి, సంధ్యారాణి లకు శ్వేత కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన పరిశోధనను ఎప్పటికప్పుడు తన సలహాలను సూచనలను అందించి ప్రోత్సహించిన తెలంగాణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్న నా తల్లిదండ్రులకు నన్ను వెన్నుదట్టి ముందుకు నడిపిస్తున్న తన భర్త రామకృష్ణకు రుణపడి ఉన్నానని పేర్కొన్నారు.




డాక్టరేట్ పట్టా ప్రదానం

కండ్లకు గంతలతో..

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీలు ఐదవ రోజు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు.



కండ్లకు గంతలు కట్టుకొని అంగన్‌వాడీల నిరసన

ముప్కాల్:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్ వాడి ఉపాధ్యాయులు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే హామీలు ఒక రకంగా, ఇచ్చే జీవోలు మరోరకంగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మద్దతు తెలిపారు. ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, కనీస గౌరవ వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలన్నారు. పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమ రూ.5 లక్షల రూపాయల ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు, మినీ అంగన్ వాడి, హెల్పర్లకు రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. సమ్మెలో అంగన్ వాడి టీచర్లు వసంత, అమినా బేగం, వాణి, జ్యోతి, వరలక్ష్మీ, పద్మ, భాగ్యలక్ష్మి, సరిత, మేఘన, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి, కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, చందా రవి రెడ్డి, ధనుష్, లోక సుభాష్, మల్లారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

పలు గ్రామాల్లో అన్నదానం



భోజనం చేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-ముప్కాల్

ఎడ్ల పొలాల అమావాస్య సందర్భంగా శుక్రవారం రోజు ఉదయం మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాల, నల్లూరు గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యాలలో అన్నదాన సత్రం ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేసారని గ్రామ పెద్దలు అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నదానం కొనసాగిందని ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రోళ్ల విజయ్ అన్నారు.

త్రివేణి సంగమం వద్ద భక్తులతో కిటకిట

నవతెలంగాణ-రెంజల్

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి గోదావరి త్రివేణి సంగమంలో శుక్రవారం భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేశారు. గోదావరిలో నీటి ప్రవాహం పెరగడంతో భక్తులు ఘాట్‌ల వద్దే పుణ్య స్నానాలను ఆచరించారు. కందకుర్తి గోదావరి నదిలోనున్న రాతి శివాలయం పూర్తిగా మునిగిపోవడంతో, గోదావరి ఒడ్డున ఉన్న పుష్కర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుంచి భక్తులు వాహనాల ద్వారా విచ్చేసి తమ మొక్కలను తీర్చుకున్నారు. భక్తులు తెప్పలను తయారుచేసి గోదారమ్మ గుడిలో పిండివంటలతో పాటు కొబ్బరికాయని కొట్టి గోదావరిలో వదిలారు.

ఆయుష్మాన్ భారత్‌పై ఆశాలకు శిక్షణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్ వాయిలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ పై శుక్రవారం అశా కార్యకర్తలతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి శిక్షకులు గోదావరి, సుకన్య పాల్గొని మాట్లాడుతూ జన ఆరోగ్య సమితి (జెఎఎస్), గ్రామస్థాయి పారిశుధ్యం పోషకాహార కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన పథకంలో భాగంగా అంటువ్యాధుల స్క్రీనింగ్ నిర్వహణకు సంబంధించి సేవలపై అవగాహన పెంచడం అన్ని ఆరోగ్య సంరక్షణ సేవలను చివరి మైలు వరకు చేరుకునేలా చూడటం మరియు సమూహంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉండేలా చూడటం "ఆయుష్మాన్ గ్రామ్ "పథకంలో భాగంగా గ్రామాలన్నీ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడడం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ అనిత, ఫార్మసిస్ట్ విజయలక్ష్మి ,స్టాఫ్ నర్స్ గాయత్రి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ ఎన్నారైల సమస్యలపై పోరాటం చేస్తాం

నవతెలంగాణ-ఆర్మూర్

బిసి ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వారికి అండగా ఉంటామని బిసి ఎన్ఆర్ఐ సౌదీ ఉపాధ్యక్షులు నియామకమైన పీర్ల దేవదాస్ (కురుమ) అన్నారు. తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఎన్ఆర్ఐ అధ్యక్షులు బట్టు స్వామి , ఉప అధ్యక్షులు గురాయి రాజేంధర్ ఆదేశానుసారం పని చేస్తానని శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం ఇచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షుల వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని, బిసి ఎన్ఆర్ఐ లకు ఎటువంటి సమస్యలు వచ్చిన వారికి అండగా ఉంటానని, ఎల్లవేళలా బిసి సంక్షేమ సంఘం కోసం పాటుపడతారని పీర్ల దేవదాస్ (కురుమ) తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ అధ్యక్షులు బట్టు స్వామి, ఎన్ఆర్ఐ ఉప అధ్యక్షులు గురాయి రాజేంధర్ ,బీసీ ఎన్ఆర్ఐ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తరలిరావాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి

నవతెలంగాణ-భీంగల్

ఈనెల 17 ఆదివారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని తుక్కుగూడ లోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరే స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ విజయభేరి సభకుకాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ , ఎంపీ రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ , ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే , కర్నాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డీకే శివకుమార్, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొననున్నారని కనుక మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో భీంగల్ పట్టణ అధ్యక్షుడు నర్సయ్య, డిసిసి డెలిగేట్ కుంట రమేష్, డిసిసి కార్యదర్శి భోజ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనంతరావు, బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడిరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ శివ క్రాంతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవినాష్ పాల్గొన్నారు.

సర్వశిక్ష ఉద్యోగులకు మద్దతు

నవతెలంగాణ-కంఠేశ్వర్

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు చేస్తున్న ధర్నా శిబిరానికి వెళ్లి వారికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి రమణాచారి శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇచ్చి వారిని విధులలోకి చేర్చుకొని ప్రభుత్వం వెంటనే వారి కోరికలను పరిశీలించి వారి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని వేదిక మీద కోరడం జరిగింది. ప్రభుత్వం కూడా స్పందించి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు చేస్తున్న ధర్నాను విరమించేలా కృషిచేసి వారి కోరికలు తీర్చాలని కోరుతున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

పౌష్టికమాసోత్సవం



పిల్లలకు పౌష్టికాహారం అందజేత

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం కందకుర్తి అంగన్వాడి కేంద్రంలో పౌష్టిక మాసోత్సవంలో భాగంగా శుక్రవారం అంగన్వాడీ టీచర్లు గర్భిణీ బాలింత మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, వేడివేడి అన్నాన్ని తీసుకోవాలని వారు సూచించారు. గర్భిణీ మహిళలు పాలు, గుడ్లతో పాటు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గంగ జమున, బాలహంస, శారద, నజ్మా సుల్తానా, గర్భిణీ బాలింత మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ ఉద్యోగులంరినీ రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ఏళ్ళ తరబడి ఔట్సోర్సింగ్‌లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం యూనివర్సిటీలోని న్యూ బాయ్స్ హాస్టల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా యూనివర్సిటీలో అవుట్సోర్సింగ్ పద్దతి పై విధులు నిర్వహిస్తున్నామని, గతంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఆనాటి ఉద్యమ నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం వాస్తే అవుట్సోర్సింగ్ మాటనే ఉండేదని పేర్కొన్నారని, కానీ 2014లో నూతనంగా రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అవుట్సోర్సింగ్ పద్దతి నేనే కొనసాగుతుందని పేర్కొన్నారు. కెసిఆర్ అనాడు ఇచ్చిన హామీ,మాట ప్రకారం అవుట్సోర్సింగ్ పద్దతి లో యూనివర్సిటీ లో పనిచేస్తున్న వారందరిని రెగ్యులర్ గా చేయాలని డిమాండ్ చేశారు.

క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజినీర్స్ డే

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామ శివారులోని క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా ఇంజినీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అల్జాపూర్ దేవేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సమాజంలో ఇంజినీర్ల గొప్పతనాన్ని కొనియాడారు. శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారత దేశంలో అనేక నదులపై ఆనకట్టలు, వంతెనలు కట్టి నీటిపారుదల, తాగునీరు పథకాల ద్వారా జల వనరుల వినియోగానికి అంతర్జాతీయంగా ఎంతో ఖ్యాతి గడిచారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్‌కే పాండే మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ అంటే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని నిజజీవితంలో అవసరమైన నిర్మాణాలు, వ్యవస్థలు, యంత్రాలు, వస్తువులను తయారు చేయడానికి ఉపయోగించే ఒక అధ్యయన శాస్త్రమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన రకరకాల మోడల్స్, పోస్టర్ ప్రజెంటేషన్‌ని చూసి వారిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-రాజంపేట్

రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితులైన జంగం రేవంత్‌ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జంగమ అర్చక సమాజం తరపున శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రేవంత్ మాట్లాడుతూ.. జంగమ అర్చకులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ర్యక్రమంలో జంగమ అర్చక సమాజం అధ్యక్షులు జంగం అవినాష్, ఉపాధ్యక్షులు మఠం శివప్రసాద్, క్యాషియర్ జంగం శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుండా కక్షపూరిత చర్యలా..?

- **వ్యవసాయ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు**

నవతెలంగాణ- రాజంపేట్

అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తుంటే సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు అన్నారు. రాజంపేట మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓట్లు సీట్లు అనే ఆలోచన తప్ప కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల సమస్యలు, ప్రజా సమస్యలు ఈ ప్రభుత్వానికి పట్టవని విమర్శించారు. మహిళా ఉద్యోగులు రోడ్డుమీదికి ఎక్కాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని, అంగన్‌వాడీలను బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష, విజయ, శారద, అరుణ, సావిత్రి, భాగ్య, పుష్ప, మనవ్వ, కళావతి, ఫర్జాన తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతోంది. శుక్రవారానికి కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని హాసకొత్తూర్ చౌరస్తా వద్ద సమ్మె ఐదోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు బోనాలు ఎత్తుకుని ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతోపాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాగా మండలంలోని ఉప్లూర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు కేసీఆర్ తాత నమస్కారం.. అంగన్వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయండి, మా పౌష్టికాహారం.. మా టీచర్లు మాకు కావాలి అని పలకలపై రాసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ భీమ్‌గల్ ప్రాజెక్టు ఉపాధ్యక్షులు యమున, మండల అధ్యక్షులు మంజుల పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో బోనాలు ఎత్తుకొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు



పిట్లం మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

లింగంపేట్: అంగన్‌వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు కామారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లమడుగు షరీఫ్ చెప్పారు. కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నల్లమడుగు షరీఫ్ మాట్లాడుతూ.. వారికి కాంగ్రెస్ తరపున అన్నివిధాలుగా అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలగిరి రాజు, బాణాపూర్ సంజీవ్, మహేష్‌గౌడ్, అర్షద్, రహీమ్, సలీం, ఆనంద్, సిద్దు, లక్ష్మణ్, చందు, మహేష్, చింటు, సతీష్, అనిల్, సుభాష్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిట్లం :అంగన్‌వాడీల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన దీక్ష ఐదవ రోజుకు చేరింది. ఆ దీక్షలో ఆయన పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ రాకముందు కేసీఆర్ ఉద్యమ సమయంలో అక్కా చెల్లెళ్లను సమస్యల కోసం రోడ్డుమీదికి రానీయనని, ఒకవేళ వస్తే మెడలో తుంటకట్టుకుంటానని శపథం చేశారని గుర్తుచేశారు. కానీ నేడు అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్లు కనీస డిమాండ్ల సాధన కోసం 5 రోజులుగా సమ్మె బాట పట్టినా రాష్ట్రప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రూ.13 వేల వేతనంతో వారు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. పిల్లల ఫీజులు, రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలతో సతమతమవుతున్నారన్నారు. అంగన్‌వాడీల సమస్యలను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో తమ మేనిఫెస్టోలో వారి సమస్యలను చేర్చే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మనాభ రెడ్డి, రామ్ రెడ్డి, అశోక్, సుభాష్ జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కండ్లకు నల్ల గుడ్డ కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ రోజాకు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీల దీక్షకు కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిషత్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి అంగన్‌వాడీ టీచర్లు సమాజ సేవ చేస్తున్నారన్నారు. వారి న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని, వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మజ, ఇందిరా, సుజాత, వెంకటలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు బిపేట నర్సింలు, చింతకుంట కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: ఏర్గట్ల మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మద్దతు తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివన్నోళ్ళ శివకుమార్, ఆడేం గంగాప్రసాద్, ముస్కు మోహన్ రెడ్డి, మునీర్, బెజ్జారం భాను, పాలేపు నర్సయ్య, గణేష్ గుప్తా పాల్గొన్నారు.

మోర్తాడ్: రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న అంగన్వాడి టీచర్లతో పాటు హెల్పర్ల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కార్యాలయం వద్ద దీక్ష చేపడుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన శుక్రవారం మద్దతు తెలుపుతూ మాట్లాడారు. న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని అన్ని విధాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న అంగన్వాడీ టీచర్ల డిమాండ్ ను తక్షణమే నెరవేర్చి వారికి న్యాయం చేయాలని అన్నారు. చాలీచాలని జీతాలతో అంగన్వాడి కేంద్రాల నిర్వహిస్తూ నష్టపోతున్న అంగన్వాడి కేంద్ర నిర్వాహకుల సమస్యలను వారి డిమాండ్ ను తక్షణమే నెరవేర్చి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



రామారెడ్డిలో



రాజంపేటలో కండ్లకు గంతలతో నిరసన

ఐకేపీ కార్యాలయంలో అవకతవకలు

- **సమగ్ర విచారణ జరిపించాలని డ్వాక్రా మహిళల ఆగ్రహం**

నవతెలంగాణ - రెంజల్

రెంజల్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అవకతవకలకు పాల్పడుతున్నారని డ్వాక్రా గ్రూప్ మహిళలు ఆరోపిస్తున్నారు. నిరక్షరాస్యులైన మహిళలు పొదుపులో జమ చేయగా వీవో ఏ గ్రూపు మహిళలకు ఎలాంటి సంబంధం లేకుండా డ్రా చేస్తున్నట్టు తెలిపారు. కోట్ల రూపాయల రుణాలను తాము చెల్లిస్తుంటే, వారు మాత్రం చేతివాటం చూపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వరలక్ష్మి మహిళా సంఘంకు సంబంధించిన స్టేట్‌మెంట్ కోసం శుక్రవారం ఆ గ్రూపు మహిళలు బ్యాంకు మేనేజర్ వద్ద మొరపెట్టుకున్నా.. కేవలం ఏడాదికి సంబంధించిన స్టేట్‌మెంట్ మాత్రమే ఇస్తామని చెబుతున్నారన్నారు. దీన్ని బట్టి ఐకేపీ సిబ్బందితో పాటు బ్యాంకు మేనేజర్ కుమ్మక్కైనట్టు తెలుస్తోందని తెలిపారు. పొదుపు డబ్బుల నుంచి రూ. 40 వేలు, శ్రీనిధి నుంచి రూ.50 వేలు.. సంఘం సభ్యులకు తెలియకుండానే డ్రా చేశారని అన్నారు. శ్రీనిధి తీసుకున్న మహిళలకు రిసిప్ట్ ఇవ్వడం లేదని, దాంట్లో పెద్ద మొత్తంలో అవకతవకలు జరిగాయని అన్నారు. గంగపుత్ర సంఘం సభ్యురాలు తాను గ్రూపు నుంచి తప్పుకోవడంతో కేవలం తనకు 180 రూపాయలు మాత్రమే చెల్లించాలని వీవోఏ తెలపడంతో, అనుమానం వచ్చి రికార్డులను పరిశీలించగా రూ.31,000 తేలిందని, సమగ్ర విచారణ జరిపినట్లయితే ఈ అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘ సభ్యుల రికార్డులన్నీ వీవోఏ దగ్గరే ఉంచుకోవడంతో తమ గ్రూపు ద్వారా ఎన్ని డబ్బులు కాజేశారోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము ఇన్ని రోజులు జమ చేసిన డబ్బుల వివరాలను సమగ్రంగా తెలియజేయాలని, లేని పక్షంలో బ్యాంక్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న మహిళలు

కండ్లకు గంతలతో అంగన్వాడీల నిరసన



కండ్లకు గంతలతో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ - బోధన్

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీల ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్షలు శుక్రవారం నాటికి 4వ రోజు చేరుకున్నాయి. బోధన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట కండ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు ఈ నిరసన సమ్మెకు సంఘీభావం తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో మోకాళ్లపై నిలబడి టీడీపీ నిరసన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ డిచ్ పల్లి మండలం లోని ధర్మారం బి గ్రామంలోని శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహం ఎదుట తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో మోకాళ్ళపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు దేగాం యదా గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు చట్ట విరుద్ధమన్నారు. కావాలనే జగన్ సర్కార్ కక్షపూరితంగా వ్యవహరించిందని మండిపడ్డారు. నిప్పులాంటి మనిషి అవినీతి మరకలేని జాతీయస్థాయిలో మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడిపై అభండాలు వేయడం జగన్‌కు తగదన్నారు. స్కిల్ డెవలప్మెంట్ 2021లో ముగిసిన కేసును, అందులో ఏ37 ఉన్న వ్యక్తిని ఏ1 గా చిత్రీకరించి తప్పుడు సమాచారంతో, ఎఫ్ ఐ ఆర్ లో పేరు లేకుండా అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ధర్నాలో టిడిపి జిల్లా నాయకులు వినోద్ , ప్రచార కార్యదర్శి బత్తుల మోహన్ దాసు, ధర్మారం మాజీ సర్పంచ్ భర్త ఈదర పిచ్చయ్య , నాయుడు ఆంజనేయులు, మురారి, బాలాజీ సోంపల్లి సురేష్ ,బాలాజీ నాగేశ్వార రావు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండల్ చిట్యాల గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరినట్టు నాయకులు తెలిపారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సురేందర్ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ సతీష్ రావు, చిట్యాల గ్రామ పెద్దకాపు సంజీవరెడ్డి, సంఘరాజు మనోహర్రావు, మేడం లక్ష్మణ్, ఇండియా మైపాల్, శ్రీకాంత్ రెడ్డి గడ్డమీది బాలయ్య మంగలి నరసింహులు నంగి శ్రీనివాస్ వజ్జంపల్లి ప్రశాంత్ రావు తదితరులు చేరారు.

ప్రభుత్వ ఇంజినీరింగ్, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- **పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్**

నవతెలంగాణ - నిజామాబాద్ సిటీ

తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా పక్కనున్న మూడు జిల్లాల పరిధిలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తోందని తెలిపారు. ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలలో చదవాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందని, పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఇది అందుబాటులో లేనందున వారు మధ్యలోనే చదువు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వం ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, నగరంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పవన్, నిఖిల్ యూనివర్సిటీ నాయకులు శివ సాయి, రవీందర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేశ్వర్

స్వచ్ఛ సంరక్షణ గ్రామీణ అవార్డు అందుకున్న సర్పంచ్

నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి మండలంలోని రత్నగిరి పల్లి గ్రామపంచాయతీకి స్వచ్ఛ సంరక్షణ గ్రామీణ 2023 సంవత్సరానికి రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును గ్రామ సర్పంచ్ శ్రీశైలంకు అడిషనల్ కలెక్టర్ శ్రీ మాను చౌదరి డిఆర్డిఓ సాయన్న డిపిఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ పంచాయతీ సెక్రెటరీ స్వామి పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు తీర్మానం చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-బోధన్

చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్మానం చేసినందుకు బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ ఓ ప్రకటనలో సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. 2014 అసెంబ్లీ సమావేశాల్లో మహిళా బిల్లును ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపించినప్పటికీ ఇప్పటి వరకు ప్రధాని మోడీ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టలేదని విమర్శించారు. ఈనెల 18న జరగబోయే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనైనా మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ సీఎం కేసీఆర్ లెటర్ రాసినందుకు మహిళా ఎంపీపీగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. అలాగే మహిళా రిజర్వేషన్లపై పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితకి ధన్యవాదాలు తెలిపారు.

మానసిక వికలాంగుల మధ్య.. పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో మండల కేంద్రానికి చెందిన రామడుగు చిన్నారి తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. వికలాంగుల మధ్య తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆలోచన చేసిన ఆ చిన్నారికి పాఠశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, తన పుట్టినరోజు సందర్భంగా వికలాంగుల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల వికలాంగుల కోఆర్డినేటర్ శ్రీరామ్, టీఆర్టీ పద్మజ, ఉపాధ్యాయులు రజిని, వికలాంగుల విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ సభకు పెద్దఎత్తున తరలిరావాలి

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్

నవతెలంగాణ - లింగంపేట్

ఈ నెల 17న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్ కార్యకర్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం లింగంపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే బహిరంగసభకు పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దేశ, రాష్ట్ర నేతలు హాజరుకానున్నట్టు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ప్రజలను తరలించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు శివయ్య, రవికుమార్ గుప్తా, మండల యూత్ అధ్యక్షులు గోవింద్, టౌన్ యూత్ నాయకులు ఇర్ఫాన్, వార్డ్ ఇన్‌చార్జి సుప్పల రాజు, నాయకులు పాల్గొన్నారు.


లింగంపేట్‌లో మాట్లాడుతున్న నాయకులు


ఏర్గట్లలో మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి

ఏర్గట్ల: కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని తాళ్ళ రాంపూర్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కోరారు. ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 17న ఆదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ సభకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షులు ఖర్గే, ప్రియాంక గాంధీ, దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోమా దేవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదేం గంగాప్రసాద్, నాయకులు రవి, ముస్కు మోహన్ రెడ్డి,గడ్డం జీవన్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించే వరకు సమ్మె

- అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు
- వెన్యూ కార్యాలయం ఎదుట కండ్లకు గంతలు కట్టుకుని నిరసన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు స్పష్టం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీలు వుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట వారు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 26 వేల జీతం, పెన్షన్, ఉద్యోగ భద్రత, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా ఐదు లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ, పద్మ, జ్యోతి, వనజ, కమల, ఆయాలు పాల్గొన్నారు

గురుకుల విద్యార్థినులచే మట్టి వినాయకుల తయారీ

నవతెలంగాణ- సదాశివనగర్

గురుకుల కళాశాల విద్యార్థినులు మట్టి వినాయకులను తయారు చేశారు. మర్కల్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి విగ్రహాలు తయారు చేశారు. వీటిని అమ్మకానికి పెట్టి.. విద్యార్థులకు వ్యాపారపరమైన మెళకువలను అందించేందుకు కృషి చేస్తున్నట్టు కళాశాల కో-ఆపరేటివ్ స్టోర్స్ ఇన్‌చార్జి డాక్టర్ శ్రీవాణి.ఆర్ వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధిక మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే బిజినెస్ స్కిల్స్‌ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.రేణుక, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

శ్రీ చక్రేశ్వరాలయంలో వేలం పాట

నవ తెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో లడ్డు, పులిహోర అమ్మకానికి బహిరంగ లీజు వేలం పాట శుక్రవారం నిర్వహించారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల పర్యవేక్షణలో పాటదారుల సమక్షంలో వేలంపాట నిర్వహించగా.. ఏడాది కాలానికి రూ. 1,26,000లకు జి. సురేష్ దక్కించుకున్నారు.

'రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయండి'


తీర్మాన ప్రతిని చూపుతున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుతోపాటు రూ.2000 వేల కోట్ల నిధులు ఇస్తామని 2018 ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన సీఎం కేసీఆర్ అమలు చేయాలని పద్మాజివాడి గుడాడి రెడ్డిసంఘం సభ్యులు అన్నారు. 5 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ రెడ్డి సం ఇప్పటి ఏర్పాటు చేయలేదని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి జిల్లా రెడ్డి సంఘం కమిటీకి తీర్మానం పత్రాన్ని అందించినట్టు తెలిపారు.

ఫర్టిలైజర్ డీలర్ షాపును తనిఖీ చేసిన కలెక్టర్

నవ తెలంగాణ -తాడ్వాయి


డీలర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దేమికలన్ మరియు ప్రయివేట్ ఫర్టిలైజర్ డీలర్ షాపును శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. సొసైటీలో అమ్మిన యూరియా వివరాలు అడిగి తెలుసుకున్నారు. (ఈపీఓఎస్) స్టాక్ మిషన్‌ను పరిశీలించారు. గ్రౌండ్ స్టాకు మిషన్లో చూపిస్తున్నటువంటి స్టాక్ వివరాల్లో తేడాలను గమనించి రెండ్రోజుల్లో స్టాక్ మెషిన్‌లో ఉన్నటు స్టాకు వివరాలు క్లియర్ చేయాలని సొసైటీ సీఈవోను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా యూరియా అమ్మకం ఈపాస్ మిషన్ల ద్వారానే జరగాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతరం పర్యవేక్షించి రెండ్రోజుల్లో స్టాక్ క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి తరలిన నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

కామారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం మెడికల్ కళాశాల భవనం ప్రారంభోత్సవానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు.జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల ఏర్పాటు ప్రారంభోత్సవం రాష్ట్ర స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో లింగంపేట మండలంలోని ఆయా గ్రామానికి చెందిన ఎంపీటీసీలు సర్పంచులు సింగిల్ విండో చైర్మన్లు జెడ్పిటిసి ఎంపీపీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు లింగంపేట నుండి అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎత్తున బయలుదేరారు కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు లింగంపేట నుండి కామారెడ్డి వరకు ద్విచక్ర వాహనంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దివిటి రమేష్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్దారెడ్డి, లింగంపేట సింగిల్ విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి, నల్లమడుగు సింగిల్విండో చైర్మన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


తరలుతున్న నాయకులు

కొనసాగుతున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల దీక్షలు


నినాదాలు చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.కార్మికులు చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 42వ రోజుకు చేరుకున్నాయి. కార్మికుల దీక్షలకు పలువురు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ముున్నూరు కాపు మండల అధ్యక్షునిగా కడెం శ్రీకాంత్

నవ తెలంగాణ-రామారెడ్డి

మున్నూరుకాపు సంఘం రామారెడ్డి మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన కడెం శ్రీకాంతును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కాల హనుమాన్లు, కోశాధికారిగా దవ్వురి స్వామి, గౌరవ అధ్యక్షునిగా పైడాకుల కృష్ణ, ప్రచార కార్యదర్శిగా బండి లింగం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తోట భూమయ్య బండి ప్రవీణ్, గోవు నర్సింలు, చంద్రశేఖర్, బాల్ దేవ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ గడప గడపకు ప్రచారం


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని బట్టాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గడపగడపకు ప్రచారాన్ని పార్టీ మండల నాయకులు శుక్రవారం చేపట్టారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి గురించి ప్రచారం నిర్వహించారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ప్రశాంత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, సర్పంచ్ కట్కం పద్మాసాగర్, నాయకులు లింగారెడ్డి, సున్నపు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ - డిచ్‌పల్లి



ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని స్నేహ సొసైటీ సభ్యులు మమతా సూచించారు. శుక్రవారం ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంగలపాడ్ (పాటితండా) గ్రామంలో తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, స్నేహ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ గురించి అవగాహన పెంచుకోవాలని తెలిపారు. హెచ్ఐవీ నిర్ధారణా పరీక్షలు చేయడం ద్వారా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే, సమాజంలో ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు. కాగా, 57 మందికి యువతీ యువకులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త జ్యోతి, స్నేహ సొసైటీ సభ్యులు శిరీష, గోపాల్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు బోధన్ విద్యార్థులు ఎంపిక

నవ తెలంగాణ- బోధన్ టౌన్

బోధన్ పట్టణంలోని పవర్ ఆర్చరీ ట్రైనింగ్ సెంటర్ నుంచి నలుగురు విద్యార్థులను రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక చేసినట్టు బోధన్ ఆర్చరీ కోచ్ ఫిర్యానాయక్ శుక్రవారం తెలిపారు. కాగా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలు దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఈ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వారిని ఎంపిక చేసినట్టు చెప్పారు.

బిఎల్ఓలతో తహసీల్దార్ సమావేశం

నవతెలంగాణ-మాచారెడ్డి

మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ శ్వేత బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటింటికి తిరిగి ఓటు హక్కు ఉందా లేదా తెలుసుకోవాలని లేకపోతే వారిని దరఖాస్తు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మాలిక్, బిఎల్వోలు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వాజిద్‌నగర్‌కు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డు

నవతెలంగాణ-బిచ్కుంద

వాజిద్ నగర్ గ్రామపంచాయతీలో చేపట్టిన పారిశుద్ధ్యం, హరితహారం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం గ్రామంలో చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమాలు జిల్లా స్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు బిచ్కుంద మండలంలోని వాజిద్ నగర్ గ్రామపంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డు 2023 గాను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా సర్పంచ్ తోట అనూయలక్ష్మీనారాయణకు అందజేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి వాడుకలికి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని హరితహారం, పారిశుద్ధ్యం, డంపింగ్ యార్డ్ ల వినియోగం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రస్థాయిలో అవార్డు పొందేందుకు కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ మను చౌదరి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాయన్న, డిపిఓ శ్రీనివాసరావు, ఎంపీఓ మహబూబ్, గ్రామ కార్యదర్శి లావణ్య ఉన్నారు.


ప్రశంసా పత్రం అందజేస్తున్న అదనపు కలెక్టర్

గణేశ్ మండపాల సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-మాచారెడ్డి



వినాయక చవితి పండుగ నేపథ్యంలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే నిర్వహకులు ఆన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేయాలని మాచారెడ్డి ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండపాల ఏర్పాటుపై పోలీసులకు ఇంటిమేషన్ policeportal.tspolice.gov.in/index.htm పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ అప్లికేషన్స్ ఆదివారం వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎంపీడీవో విజయ్ కుమార్


టాయిలెట్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ- రామారెడ్డి

మండలంలోని కన్నాపూర్, రంగంపేట, పోసానిపేట్, గొల్లపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీవో సవిత, ఏపీవో ధర్మారెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో, టాయిలెట్స్, నీటి వసతులు, ర్యాంప్, వీల్‌చైర్లు సదుపాయాలను పరిశీలించారు.

నేడు వాహనాల వేలం

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ ఎక్సైజ్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను శనివారం వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ వేణుమాధవ్ తెలిపారు. వేలంలో పాల్గొనాలని ఆసక్తి గలవారు వాహనాల వివరాలను ఎక్సైజ్ కార్యాలయంలో తెలుసుకోవాలని సీఐ తెలియజేశారు. శనివారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు వేలం ప్రారంభించనున్నట్టు తెలిపారు.

సీసీఎస్ బకాయిలు చెల్లించాలి

- ఆర్టీసీ డీపో ఎదుట నిరసన

నవతెలంగాణ-ఆర్మూర్


నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

తమకు రావాల్సిన రెండు పీఆర్‌సీలు, 2013 బాండు డబ్బులు, 9 డిఏ ఏరియాస్ సిసిఎస్ బకాయిలు ఎస్ఆర్బిఎస్ ఎస్బిటి బకాయిలు చెల్లించాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం పట్టణ టిఎస్ఆర్టిసి డిపో ఎదుట నల్ల బ్యాడ్జీలతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. నాయకులు రవిచందర్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి గోపి, లక్కోరా నరసయ్య, జయ కుమార్, అనుమాదాస్, గోపాల్ , రాములు, స్వామి గంగవ్వ లక్ష్మి లతా స్వప్న పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

శాంతియుతంగా పండుగ నిర్వహించుకోవాలి

- సీఐ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- మోర్తాడ్


మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్‌లు

వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని భీంగల్ సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం వినాయక మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. వినాయక నవరాత్రులలో ఎలాంటి ఘర్షణలకూ పాల్పడకుండా.. నిమజ్జనం వరకు నిర్వహించుకోవాలని సీఐ సూచించారు. రాత్రి సమయంలో ఎవరికి ఇబ్బంది కలగకుండా మైక్ సౌండ్‌ను తగ్గించుకొని ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి ఒక్క నిర్వాహకులు అనుమతులు పొందాలని చెప్పారు. కరెంటు వినియోగానికీ అనుమతి పొంది విద్యుత్ సరఫరా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

నీలాలో మినరల్ వాటర్ ప్లాంట్ పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలం నీలా జిల్లా పరిషత్ పాఠశాలలో పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ సూచనల మేరకు శుక్రవారం విజిలెన్స్ కమిటీ సభ్యులు శ్రీధర్, రెంజల్ మండల ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్, లు పరిశీలించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్న తలంపుతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలని వారు ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు.